ప్రచండ రామేశ్వర శతకము

శ్రీరస్తు

అచంటరామేశ్వర శతకము

ఇది

కోకా, బాపన్న గారిచే

సకలభగవద్భక్తజనోపయోగకరముగునటుల

రచింపఁబడి

వారి తమ్మునికుమాళ్ళు

నాగన్న, తిరపయ్య గార్లచే,

ముద్రింపించి ప్రచురింపఁబడిరెు.

కుందావారి ముద్రాక్షరశాల.
ఏలూరు
1908

శ్రీ రస్తు.

అచంటరామేశ్వరశతకము

ఇది

మేకా, బాపన్నగారిచే

సకలభగవద్భక్తజనోపయోగకరముగునటుల

రచియింపఁబడి

వారి తమ్మునికుమాళ్ళు

నాగన్న, తిరుపయ్యగార్లచే,

ఏలూరు,

మంజువాణీ ముద్రాక్షరశాలయందు,

ముద్రించి ప్రచురింపఁబడియె.

1908 సం॥

సీసమాలిక.

చతురబ్ధివలయిత క్ష్మాతలంబున పేరువడసిన యాచంటి వరపురంబు
ఆపురంబిందిరకాపురంబనదగు పంటపాడికి భువిజంటలేక
రామలింగేశ్వరనామంబు చేనుండు ప్రమథగణాళితో భవుఁడిచట
శ్రీరామలింగేశు సేవాళిలో నొకఁడనఁ బ్రసిద్ధుండగు భవ్యయశుఁడు
విష్ణుపాదోద్భవవిఖ్యాతకులజుండు ఘనుఁడు మేకావంశ వనధిచంద్రు
డలఘుభక్తుఁడు బాపనార్యాఖ్యయశుభగుండు సర్వపురాణశాస్త్రవిదుఁడు
వేదరహస్యాళివిస్తారవిదుఁడు సత్వగుణైశ్వర్య శర్వాంశుఁడు
రామలింగేశ్వరనామాంకితంబుగ భాసిల్లు మానసగోపాలు పేర
శతకమొకరెండను చయ్యనరచియించి నరసముపదించెను ధరణిలోన
ఇతనితమ్ముఁడు రామకృష్ణుండు హరిపదభక్తివర్ధనుండు భవ్యధరయ
పుత్రద్వయమును బొల్పొందఁ గాంచెను సత్యవాక్శోభిత సరసులనఁగ
నాగన్న వీరయ్య నామధేయులు సర్వకార్యనాయకులు కారుణికులు

ఆ॥వె॥ పితృపితృవ్యకీర్తి పెంపొందఁగాఁ జేసి
పితృఋణమునుదీర్చి పేరుగాంచ
పిననచ్చునొత్తి వెలయింపఁజేసిరి
ధరణి నర్క చంద్ర తారకముగ

శ్రీరస్తు.

ఆచంట రామేశ్వరశతకము.

శ్రీశపుణ్యమజాచిత్తేశవాగీశ
ముఖమఖాశస్తవముదితహృదయ
దయమాననయనసుధాతారదరహీర
హారనీహారప్రకాశరకాయ
కాయజాప్తిసంధాయకలోచన
భవబంధమోచనపాపహరణ
రణరంగవిజయపారాయణబాణాగ్ని
నిర్దగ్ధపురహరనీలకంఠ

గీ. కంఠకలితాహిభూషణకాలకాల
కాలకాతరభూసురబాలపాల
భూతలోకేశఆచంటపురనివేశ
భావభవనాశరామేశపార్వతీశ.

సీ. తరిసదమరాభయదానదక్షిణకర
కరగతగైరికగారివరాజ
రాజచూడద్యుతిరమ్యజటాభోగ
భోగనిభరతరపూర్ణచిత్త
చిత్తజనాశాగ్నిచిత్రరుద్రగ్రామ

వామామణిశ్లిష్ట వామభాగ
భాగధేయత్యాగ ప్రముదితాశాపాల
పాలనాకలనాతి వేలభావ

గీ. భావభవకోటిభాస్వర ప్రౌఢరూప
రూపనందితహృద్గిరి భూపభూత
భూతలోకేశ ఆచంట పురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 2

సీ. వినుమదంతర్వాణి వినుతగుణశ్రేణి
పరిచితగీర్వాణి పద్మపాణి
స్వీకృతోరుకృపాణి సేవమానేంద్రాణి
దీనశుభక్షోణి దృగ్జితైణి
పులిననిభశ్రోణి కలహంసకల్యాణి
పరమకల్యాణిష ట్పాదవేణి
కలితకామద్రోణి కైవల్యనిశ్రేణి
మానీంద్రనిర్వాణి మంజువాణి

గీ. వాణివిధిరాణితుష్టశ ర్వాణినాదు
కబ్బమబ్బురముగ జేయ గడఁగుగాత
భూతలోకేశ ఆచంట పురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. ౩

సీ. రాజకళామాళి రక్షితదీనాళి
దురితతమోహేళి తుష్టకాళి

మహనీయతర దేహ ! మంజులరుచిబాహ
వీరరసోత్సాహ ! వీతమోహ
సమదమూషకసాది ! సాధుజనామోది
వితతవిద్యాపాది ! వేదవేది
భూరిభూమాసాద్య ! సూరిహృత్సంవాద్య
విఘ్నరుజావైద్య ! విశ్వవేద్య
గీ. నేకదంతునిదాంతుని ! నీకమదిను
తింతునిర్విఘ్నపరిసమా ! ప్తినిదలంచి
భూతలోకేశ ఆచంట ! పురనివేశ
భావభవనాశ రామేశ ! పార్వతీశ. 4

సీ. వరకవిత్వశ్లోకు ! వాల్మీకుననుమ్రొక్కి
మాఘునిర్మథితాఘు ! మదినుతించి
కవితారసోల్లాసు ! కాళిదాసుదలంచి
చారువాక్సారుమ ! యూరునెంచి
ఆంధ్రభాషాచార్యు ! నన్నపార్యుగణించి
రాజదిక్కనసోమ ! యాజియాది
వైనకవులకుజో ! హారులుగావించి
యద్యతనకవుల•నాత్మదలచి
గీ. కుకవులెదనన్ను పేక్షింప•గోరికారి
పొలుపుదలపక పేక్షింప•బూనినాడ

భూతలోకేశఆచంట♦పురనివేశ
భావభవనాశరామేశ♦పార్వతీశ. 5

సీ. గణయతిప్రాసల♦క్షణములేమియెఱుంగ
శబ్దార్థగుణరీతి♦శయ్యలెఱుగ
నాటకాలంకార♦చాటుప్రబంధముల్
చతురతమీరంగ♦చదువలేదు
శతకమొక్కటిభవ♦చ్చరణాపచితికినే
శతపత్రమాలగా♦మహిఁదనర్ప
దలఁచితినిందుకు♦ధైర్యమెద్దియులేదు
నీకటాక్షావాప్తి♦నియతిదక్క

గీ. నిర్వహించినమానిన♦నీదెభరము
తండ్రిలవిగావెబాలుర♦తప్పిదములు
భూతలోకేశఆచంట♦పురనివేశ
భావభవనాశరామేశ♦పార్వతీశ. ౬

సీ. క్రొమ్ముడిఘుడిచిన♦క్రొవ్విరిసోనల
సొగయుతేటులమోఁత♦నుతిగకల్మి
వాల్గంటికోడలు♦వలిగుల్కుగుబ్బల
బండినమణివీణ♦పద్మరాగ
కంకణఝుణఝుణ♦త్కారపాణిధరించి
మీటఁదంత్రీస్వర♦మేళమాధు

రీసాధురీతుల♦రేక జోకసరస
కవులకు చెవులకు♦చవులుదవుల

గీ. దగురసస్ఫూర్తి నాకఃపి♦తకునొసంగు
తాపసత్రాతసకలవి♦ద్యాప్రదాత
భూతలోకేశఆచంట♦పురనివేశ
భావభవనాశరామేశ♦పార్వతీశ. 7

సీ. భవమహాంబుధిపోత♦పాపాంబుభృద్వాత
సద్గుణోపేతవా♦చామతీత
భూతలోకోత్పాత♦దుష్టాగ్నిజీమూత
భక్తకామితజాత♦పారిజాత
కలిహిమఖద్యోత♦కాతరయమదూత
గణపరివృఢతాత♦కామజేత
రక్షితార్తవ్రాత♦రణజయవిఖ్యాత
దీనావనాకూత♦ద్రుహిణసూత

గీ. అద్రిజాచిత్తకాసార♦హంసపోత
నరసురాసురకిన్నర♦నాగగీత
భూతలోకేశఆచంట♦పురనివేశ
భావభవనాశరామేశ♦పార్వతీశ. 8

సీ. కాంచనాచలచాప♦ఖండితమునిశాప
దందశూకకలాప♦దళితపాప

కరుణారసనదీప♦కంజలోచనరోప
మునిమనోగృహదీప♦మోహలోప
కలితాగమాలాప♦కామహృద్దురవాప
నందితాచలభూప♦నాదరూప
శమితాసురాటోప♦శమధననిక్షేప
సింధురాజవనీప♦శ్రితసునీప

గీ. నామజపశోషితానమ♦న్నరకకూప
అంఘ్రివిక్షేపనిహతాంత♦కావలేప
భూతలోకేశఅచంట♦పురనివేశ
భావభవనాశరామేశ♦పార్వతీశ

సీ. శయసంగతకురంగ♦చంద్రసూర్యరథాంగ
వివితతదయాపాంగ♦విశ్వసంగ
మన్మథమదభంగ♦మథితారిమాతంగ
సన్మనోంబుజభృంగ♦సత్యరంగ
వలయీకృతభుజంగ♦కలితనందితురంగ
నీరరాశినిషంగ♦నిర్మలాంగ
శేఖరశశిలింగ♦శీర్షగాంగతరంగ
కరుణాంతరంగసు♦ఖానుషంగ

గీ. మత్తదుర్వృత్తదైత్యత♦మఃపతంగ
అఖిలగీర్వాణనివహావ♦నాతిభంగ

భూతలోకేశ ఆచంట।పురనివేశ
భావభవనాశ రామేశ।పార్వతీశ 10

సీ. శారదాంబుదగాత్ర।చతురాననస్తోత్ర
శ్రితజనవనచైత్ర।శశిదమిత్ర
భవవిమోచనసూత్ర।భక్తేప్సితక్షేత్ర
దుష్టదానవజైత్ర।సృష్టిచైత్ర
పాలితద్విజపుత్ర।పావనచారిత్ర
వృజినాతపఛత్ర।వేదపత్ర
కార్ముకీకృతగోత్ర।కామితఫలసత్ర
శుచ్యబ్జరవినేత్ర।శోకతోత్ర

గీ. కమలసంభవజనక।సత్కంకపత్ర
ఆపదర్ణవతరణైక।యానపాత్ర
భూతలోకేశ ఆచంట।పురనివేశ
భావభవనాశ రామేశ।పార్వతీశ. 11

సీ. మహితతాపసబృంద।మానసాబ్జమిళింద
వినతశతానంద।విశ్వతుంద
కలితకామితసుంద।కరుణాలతాకంద
నందితముచికుంద।నతసునంద
వికృతజాతస్పంద।వితతదయామంద
నిభృతమహానంద।నిహితమంద

కాయరుగ్జితకుంద కలితశైలాళింద
గళతిరస్కృతకంద గళితనింద

గీ. చారుతరపదపరిభవి తారవింద
అనవరతచామరాంచిత హస్తనంద
భూతలోకేశ ఆచంట పురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 12

సీ. రజతభూధరధామ రంజితార్తస్తోమ
ఫాలదృగ్జితకామ పఠితసామ
పతితపావననామ భక్తరక్షణకామ
మస్తకగతసోమ మహితభామ
వినతభార్గవరామ విజితదైత్యస్తోమ
శ్రీకల్పకారామ చింత్యభూమ
గజదానవవిరామ కరుణాత్తసుత్రామ
సారమహోద్దామ సత్యసీమ

గీ. సూరిజననుతగుణధామ సురలలామ
చతురసంగ్రామగర్వితా శరవిరామ
భూతలోకేశ ఆచంట పురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 13

సీ. సురవారపరివార శోభమానాకార
సకలలోకాధార సద్విహార

లాస్యమానకమారక లాస్యలోలశరీర
దుష్టదైత్యవిదారక దురితదూర
వందారుమందారక వారిధిగంభీర
విహృతదుర్జనవారక వేదసార
యోగిమానసచోరక భోగినాయకహార
నిటలదృగ్జితమారక నిర్వికార
గీ. మారశతకోటిసుకుమార మేరుధీర
కలుషదుర్దమసంసార ఘనసమీర
భూతలోకేశ ఆచంట పురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 14

సీ. నిష్కామసన్నాహ నిభృతమనోత్సాహ
సర్వభూషితబాహ శవ్యదూహ
గంగపరీవాహ కలితజటావ్యూహ
వృషపరివృఢవాహ విగతమోహ
ఫాలదృక్శుచిదాహ భస్మితాంగజదేహ
కామితసందోహ కామదోహ
హితవిహంగమవాహ హతదితిజసమూహ
రాజతాచలగేహ రమ్యదేహ
గీ. వరగళద్యుతినిర్జిత వారివాహ
ఉద్యతానందగిరితన యోపగూహ

భూతలోకేశ అచంటపురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 15

సీ. జన్మజరాత్యాగ జగదవనోద్యోగ
వినతమహారాగ విదితయోగ
వందారుకల్పాగ వనజారిసంయోగ
ఘనజటాభాగసంకలితభోగ
శ్రితసుధాశనపూగ హతదైత్యపున్నాగ
మన్మథజయవేగ మథితయాగ
పరిహృతమునిరోగ దురితభారవియోగ
వరవర్ణినీయోగ వామభాగ

గీ. పావకాక్షిరుచిస్ఫీత పాలభాగ
భూమణీకృతస ... వంగ పూర్ణనాగ
భూతలోకేశ ఆచంటపురనివేశ
భావభనాశ రామేశ పార్వతీశ. 16

సీ. గోపాయితమఘాద కుటిలదైత్యవిభేద
సాధుజనామోద సత్యవాద
దేవపూజితపాద దేశకానోహ్లాద
సత్కీర్తిసంపాద క్షపితభేద
నూపురీకృతవేద పాపసముత్సాద
విహృతసజ్జనభేద విదితనాద

ఉపనిషత్సంవాదకచపలదురుపసాద
దుష్టావసాదమేదురవినోద
గీ. సూరిసముదయరక్షణసుప్రసాద
వరిహృతాపన్నజనపునర్భవవిషాద
భూతలోకేశఆచంటపురనివేశ
భావభవనాశరామేశపార్వతీశ 17

సీ. శర్వశంకరభవసర్వేశసర్వజ్ఞ
శ్రీకంఠశితికంఠశివగిరీశ
భూతేశమృడహరపురహరఫాలాక్ష
నీలకంఠమహేశకాలకాల
నీలలోహితమహాకాలమహానట
స్మరహరభర్గపంచాస్యరుద్ర
ఈశ్వరభీమమహేశ్వరకైలాస
వాసమృత్యుంజయవామదేవ
గీ. భూతభావనక్రీడాకిరాతయనుచు
కేరిపాడుచునీనామకీర్తనములు
భూతలోకేశఆచంటపురనివేశ
భావభవనాశరామేశపార్వతీశ. 18

సీ. కణ్వమార్కండేయగౌతమజాబాలి
రైభ్యశమీకదుర్వాసకచుర

కుత్స భార్గవ బక కౌష్ఠి భరద్వాజ
కశ్యప పిప్పల కౌశికాత్రి
చ్యవన పైలాగస్త్య శౌనక సంవర్త
మాండవ్య రోమశ మందపాల
వాలఖిల్య వసిష్ఠ వామదేవ సుదేవ
శరభంగ నారద హారితులయిన

గీ. నీగుణంబులు వర్ణింప నేరరన్న
నల్పమతులగు మాబోంట్ల కలవియగునె
ధరాతలోకేశ ఆచంట పురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 19

సీ. రావె పుంగవవాహ రావె మంగళదేహ
రావె నిర్గతమోహ రా నిరీహ
రావె మహాకాల రావె గౌరీలోల
రావె లోచనపాల రా సుశీల
రావె వియత్కేశ రావె మారవినాశ
రావె సురాధీశ రా గిరీశ
రావె మహాదేవ రావె మహాద్భవ
రావె నమద్దేవ రా సుభావ
రావె శ్రీకంఠ శితికంఠ రావె యనుచు
తలచి పిలచిన రావిదే తగునె నీకు

భూతలోకేశ ఆచంట పురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 20

సీ. శ్రీకంఠనీగుణ చింతనామృతముచే
మరిగిచొక్కనయట్టి మనము మనము
సర్వజ్ఞనీపాద జలజసమర్చన
కలితమైతనరెడి కరము కరము
క్రీడాకిరాతనీ కింకరపదరజ
శ్చిహ్నితంబైనట్టి శిరము శిరము
నైకుంఠమిత్రనీ వరచరిత్రస్తోత్ర
స్థిరభక్తిబరగెడి జిహ్వ జిహ్వ

గీ. శర్వనీదివ్యరూపంబు సంతతంబు
నమ్మి గాంచఁగ నేర్చిన నరుఁడు నరుఁడు
భూతలోకేశ ఆచంట పురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 21

సీ. ఓమేరుకోదండ యోమురజిత్కాండ
యోదయాగుణశాలి యోకపాలి
ఓయక్షరాణ్మిత్ర యోయక్షరాట్పుత్ర
యోగజాసురవైరి యోపురారి
ఓహిమాద్రివిహార యోయహికేయూర
యోసురద్రుమగేహ యోనిరీహ

ఓఫాలలోచన • యోపాపమోచన
యోమదనవినాశ • యోగిరీశ

గీ. ఓసుధీభాగధేయయో • యోగిగేయ
యోమహానటయోయీశ • యోమహేశ
భూతలోకేశఆచంట • పురనివేశ
భావభవనాశరామేశ • పార్వతీశ. 22

సీ. ఓభక్తమందార • యోభద్రగుణవార
యోభోగిభూష యో • యోగిపోష
ఓపుంగవతురంగ • యోపురాసురభంగ
యోమునివనచైత్ర • యోపవిత్ర
ఓవిశ్వభావన • యోవిశ్వపావన
యోసురాసురభావ్య • యోసుసేవ్య
ఓవిశ్వమంగళ • యోవిషాంచద్గళ
యోమహాదేవేశ • యోమహేశ

గీ. రావెరక్షింపవేనన్ను • రాజమౌళి
వేరెరక్షింపనీకంటె • వేల్పులేరె
భూతలోకేశఆచంట • పురనివేశ
భావభవనాశరామేశ • పార్వతీశ. 23

సీ. మహితప్రసన్నకో • మలమంగళస్మిత
లలితాననేందుమం • డలముతోడ

మునిజనమానస వనరుహకర్ణికా
చంచరీకపదాంబుజముల తోడ
గంగాతరంగభుజంగకురంగాంక
సంగజటాలమస్తకము తోడ
మస్తకోపరిశస్తమణిగణస్త్రివితాన
రాజితోరగరాజరాజి తోడ

వెలయు నీదివ్యరూపంబు నిలుపు నాదు
చిత్తమందు దయాలతా చిగురులొత్త
భూతలోకేశ ఆచంట పురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 24

25. మృత్యుభీతిని నిన్ను మృడ కావుమని వేడ
కరుణ మార్కండేయు గాచినావు
విషవహ్నికీలల వేగి సురాసురుల్
శివ బ్రోవుమనగ రక్షించినావు
నరుడరిజయకాంక్ష హర యని నిను వేడ
మెచ్చి పాశుపతాస్త్రమిచ్చినావు
శ్రీదుడు నిను జేరి శితికంఠ యని మ్రొక్క
సఖ్యసమున్నతి జరిపినావు

26. గానదీనావళీ కామధేనువనగ
నలరు నిన్గొల్వ కోరిక లబ్బుటరుదె

భూతలోకేశ ఆచంట పురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 25

సీ. రజతభూధరధామ రక్షింపుమని మొఱ్ఱ
రాకున్న పార్వతీ రమణియాన
గజదానవాంతక కావుమంచును వేడ
బలుకకున్నను వీర భద్రునాన
దక్షాధ్వరధ్వంస దయజూడుమని పిల్వ
నరయకున్నను వినాయకునియాన
ఖండేందుశేఖర కరుణింపవేయన్న
తలచకున్నను శక్తి ధరునియాన

గీ. రాజరాజాప్తరమ్మన్న రాకయున్న
భైరవునియాన శంకర ప్రమథనాథ
భూతలోకేశ ఆచంట పురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 26

సీ. నీకీర్తనల్ వించు నీకథల్ పాడుచు
నీదాసజనగోష్ఠి నెగడుచుండు
భూతదయాళులౌ పురుషులమనమను
ప్రవిమలోదకముల బ్రతిఫలింతు
వధ్వరజపతపో ధ్యయనాదిక్రియలని
ష్ఠాతులై నీదాస జనులగోష్ఠి

నెరి యెఱుంగనిక మఱ • నిరతులహృత్సన్ని
హితుఁడవయ్యును దోచ • వతులమహిమ

గీ. తతమహానందసాగరాం • తర్నిమగ్న
మానమానస • మానవమాననీయ
భూతలోకేశ ఆచంట • పురనివేశ
భావభవనాశ రామేశ • పార్వతీశ. 27

సీ. చెన్నగు మొగమునఁ • వెన్నెలవెదజల్లు
నవ్వుతో జాబిల్లి • పువ్వుతోడ
పెద్దవేలుపుపుత్తె • పేరులజెన్నారు
సురముతో జడలల్లు • శిరముతోడ
పసిఁడి రంగుజెలంగు • పసమీఱుపులితోలు
వలువతో సామేని • చెలువతోడ
తలఁగాలురతనాల • తళ్కులపాపరా
పేరుతో మెడకప్పు • తీరుతోడ

గీ. నీవువిచ్చేసిదయ నేడు • గావకున్న
ఎవరివాడను నేనొందు నెంచిచూడు
భూతలోకేశ ఆచంట • పురనివేశ
భావభవనాశ రామేశ • పార్వతీశ. 28

సీ. వాకిటి కావలి • వానిజేయగ నేర
కోదండమున నిన్ను • గొట్టనేర

రాళ్ళ చేరువ్వ్యాచు ♦ రవ్వసేయగ నేర
కుంటెనగా బంపు ♦ గోర నేర
బుడుతకూరగ జేసి ♦ బువ్వబెట్టగ నేర
చెలగి కనుల బూజ ♦ సేయ నేర
మేనుసగం బిచ్చి ♦ మెప్పించగా నేర
యెంగిలి వస్తువు ♦ లియ్య నేర

గీ. నివ్వాటిలు నెవ్వ చేనిన్ను ♦ నేదలంప
గూయివిన్పై తిపైక నేమి ♦ సేయువాడ
భూతలోకేశ ఆచంట ♦ పురనివేశ
భావభవనాశ రామేశ ♦ పార్వతీశ. 29

సీ. నాతల్లి భుజగాధి ♦ నాధకేయూరుండు
నాతండ్రి కైలాస ♦ నాయకుండు
నాసోదరుడు శీత ♦ నగరాడ్విహారుండు
నాగురుండంగజ ♦ నాశకుండు
నాసఖుండమరేంద్ర ♦ నందనశరణుండు
నాబాంధవుడు సన్మ ♦ నఃప్రియుండు
నాస్వామి శుచిచంద్ర ♦ నలినాప్తనేత్రుండు
నాదిక్కు నమ్రజ ♦ నావనుండు

గీ. అనుచు మదిలోన నిన్నెంచి ♦ యనుదినంబు
సేవ జేసెద నన్నేలు ♦ చిత్తజారి

భూతలోకేశ ఆచంట పురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 30

సీ. కాలకింకరులుగ్ర ఖడ్గగదాకుంత
శూలముద్గరభిండి వాలపాశ
పాణులై సంవర్త పవిఘోషనిర్ఘోష
భీషణభాషణా భీలకీల

గ్రాలనాగ్రమోలసు రాసురకిన్నరుల్
వీరభద్రకుమార విఘ్ననాథ
భైరవుల్ ప్రమథులు బలసిచుట్టునుగొల్వ
నగరాజతనయతో నందినెక్కి

గీ. నీవు ప్రత్యక్షముగ వచ్చి నిలిచి వత్స
వలదు వెరవంగ నని నన్ను బలుకుమయ్యా
భూతలోకేశ ఆచంట పురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 31

సీ. సర్వేశ్వరుండవు సర్వజ్ఞమూర్తివి
సర్వకారణుడవు సర్వగుడవు
సర్వంబు నీలోన సంపన్నమైయుండు
సర్వంబులోఁ గ్రీడ సల్పుదీవు
సర్వసముద్భవ సర్వసంరక్షణ
సర్వనాశనకర చణుడవీవు

సర్వరూపకుఁడవు సర్వవేద్యుండవు
సర్వదృక్కు వు సర్వసాక్షివీవు

గీ. కానన న్గావ పరులకు గలదె గరజ
గలయుబచ్చల కేలయ్య కందదురద
భూతలోకేశ ఆచంట పురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 32

సీ. నిష్కామధర్ములై నీపాదరాజీవ
సేవాసమాసక్తచిత్తులైన
భక్తులందు ప్రసన్న బాంధవుండగురీతి
శుద్ధసత్త్వగుణోపశోభితులును
మహితాను భావులు మహనీయులగునుప
ర్వులయందు సద్బాంధవుఁడవఁ గావు
వీక డెందము కామనైక తానంబగు
నేనిసు రాసుర మాననీయ

గీ. అయ్యదయ చేసిమీచరణారవింద
సేవపై చిత్తమిగురొత్త జేయుమయ్య
భూతలోకేశ ఆచంట పురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 33

సీ. జయజయగౌరీశ జయజయసర్వేశ
జయజయవిశ్వేశ జయగిరీశ

జయజయధవళాంగఁ జయజయోక్షతురంగ
జయజయానంగజభంగఁ జయవిసంగ
జయజయాహివిభూషఁ జయజయాశ్రితపోష
జయజయామృతభాషఁ జయసువేష
జయజయామరరక్షఁ జయజయాగమపక్ష
జయజయాధ్వరశిక్షఁ జయసదీక్ష
గీ. జయజయాపన్నరక్షణాఁ క్షయసుదీక్ష
జయజయత్ర్యక్ష మోక్షదఁ చతురవీక్ష
భూతలోకేశ ఆచంటఁపురనివేశ
భావభవనాశ రామేశఁ పార్వతీశ. 34

సీ. వసుధాశతాంగాయఁ వనధినిషంగాయ
దానవభంగాయఁ తేనమోస్తు
సురగిరిచాపాయఁ గరుడాశ్వరోపాయ
దివ్యస్వరూపాయఁ తేనమోస్తు
కరుణాలవాలాయఁ గజచర్మచేలాయ
దీనాళిపాలాయఁ తేనమోస్తు
నిగమాంతగణ్యాయఁ నిభృతలావణ్యాయ
త్రిజగద్వరేణ్యాయఁ తేనమోస్తు
గీ. దినకరాబ్జరథాంగాయఁ తేనమోస్తు
అనుచునింతంబునీకుఁజోహారుసేతు

భూతలోకేశ ఆచంట పురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 35

సీ. దండంబుకుండలికుండలాంచద్గండ
దండంబు మేరుకోదండదండ
దండంబు బ్రహ్మాండమండితోరుపిచండ
దండంబు ఖండనూద్దండదండ
దండంబు శుండాలదనుజఖండనచండ
దండంబు దండభృద్దళనకాండ
దండంబు తాండవదళితదిగ్వేదండ
దండంబు దండితదైత్యకాండ

గీ. దండమాఖండలాండజాతాశ్వపుండ
రీకభవముఖమఖభుగనీకవినుత
భూతలోకేశ ఆచంట పురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 36

సీ. మునిజనావనశీలధనదసఖ్యవిలోల
కరధృతశూలమంగళమునీకు
సనకాదిమునిజాలసన్నుతగుణలీల
కరుణాలవాలమంగళమునీకు
త్రిభువనజంఘాలదివ్యకీర్తివిశాల
కంకాలమాలమంగళమునీకు

కుత్సీలవరఖేల ఘోరదైత్యవిశాల
గళజితనీలమంగళము నీకు

గీ. కాళికాంచితఖేలమంగళము నీకు
కామితామరసాలమంగళము నీకు
భూతలోకేశ ఆచంటపురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 37

సీ. జయవిజయీభవ శమధననిక్షేప
జయవిజయీభవ శాంతరూప
జయవిజయీభవ శమననిర్వాపణ
జయవిజయీభవ శైలశరణ
జయవిజయీభవ చక్రాంగహయసూత
జయవిజయీభవ సారభూత
జయవిజయీభవ సర్వరాజవిభూష
జయవిజయీభవ సత్యభాష

గీ. యనుచుగీతింతునినుభక్తినను దినంబు
దీనసంతానసంతానదృగ్వితాన
భూతలోకేశ ఆచంటపురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 38

సీ. మునిమనశ్చాతకఘనకరుణారస
నిమ్నగావల్లభ నీకుశరణు

వటమహీరుహమూల వాసవాసవవంద్య
నీరజాక్షప్రియ నీకుశరణు
పాపశిలోచ్చయ భంజనపవిధాన
నీలలోహితశర్వ నీకుశరణు
దైవమానసహంస దేవదేవవతంస
నీలకంఠమహేశ నీకుశరణు

గీ. అనుచునీపదయుగమున కనుదినంబు
దండమొనరింతునామది నుండుకొరకు
భూతలోకేశ ఆచంట పురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 39

సీ. పాహిమామహిరాజ బంధకంకణబాహ
పాహిమామాహృత భవవిమోహ
పాహిమామంగజ భస్మభూషితకాయ
పాహిమామాపన్న భాగధేయ
పాహిమామాశ్లిష్ట పార్వతీరుచిరాంగ
పాహిమామానత పాపభంగ
పాహిమామమరేంద్ర పరిచితపదపద్మ
పాహిమామాశ్రిత భాగ్యపద్మ

గీ. యనుచుభజియింతునామది నహరహంబు
ఘనదయాపాంగమున నన్ను గాంచుమయ్య

భూతలోకేశ ఆచంటపురనివేశ
భావభవనాశ రామేశపార్వతీశ. 40

సీ. వందనమిందిరావల్లభలోచన
పంకజపూజితపాదనీకు
వందనమిందురుగ్బృందభాసిత
ఘనజటాపటలవికాసనీకు
వందనమరవిందచందనమందార
హారనీహారశరీరనీకు
వందనమిందీవరేందిందిరానీక
కాంతిమేచకరుచికంఠనీకు

గీ. వందనంబబ్జసంభవవరదనీకు
వందనంబింద్రముఖసురవరదనీకు
భూతలోకేశ ఆచంటపురనివేశ
భావభవనాశ రామేశపార్వతీశ. 41

సీ. చిన్నిబసవెన్నెన్ని జిల్గుశాల్వులొసంగె
గోరక్షుఁడేయగ్రహారమిచ్చె
మణివాలుమాచయ్య మంచిమణులెన్నిచ్చె
బసవన్నయేమేమి భాగ్యమిచ్చె
మరుశంకరుండెన్ని మదగజంబులనిచ్చె
కిన్నరుఁడెన్నెన్ని హొన్నులిచ్చె

చిక్కన్నయేమేమిచిత్రవస్తువులిచ్చె
కన్నప్పయేమేమికట్నమిచ్చె

గీ. నేనునీకేమియియ్యంగనేరనైతి
వలదుచలమికనన్నేలువామదేవ
భూతలోకేశఆంచటపురనివేశ
భావభవనాశరామేశపార్వతీశ. 42

సీ. చంద్రసూర్యగ్రహచపలాభ్రనీరద
పవిఘోషజిష్ణుచాపములునీవ
అజహరిదిక్పాలకాదిత్యవసురుద్ర
గరుడగంధర్వకిన్నరులునీవ
నదనదీద్వీపవనధిశైలకానన
సాలవల్లీనికుంజములునీవ
పశుపక్షికీటకపన్నగక్రిమినర
స్త్రీపున్నపుంసకతిములునీవ

గీ. జపతపోవ్రతదానయజ్ఞములునీవ
మంత్రశాస్త్రపురాణాగమములునీవ
భూతలోకేశఆచంటపురనివేశ
భావభవనాశరామేశపార్వతీశ. 43

సీ. సిగమీదచెల్వొందుతొగవిందుగలవాని
పులితోలుసాలుమైబూనువాని

సామేననిర వెృందుఁ జానగల్గినవాని
కేలమూమ్మొ్రనవాలుఁ గ్రాలువాని
చిల్వ రాసొమ్ములఁ జెలగు చేతులవాని
యెదనల్వపునుఁ బేరెలఁ సగువాని
నింగివాకకరళ్ళైఁ సంగినతలవాని
పాలదిండిమూఁకలఁ గలచువాని

గీ. వేలుపులచాలు నేలంగఁ జాలువాని
కన్నులలరంగ నెన్నడుఁ గాంతునిన్ను
భూతలోకేశ ఆచంటఁ పురనివేశ
భావభవనాశ రామేశఁ పార్వతీశ. 44

సీ. మించులజిగిమించుఁ మేల్ జడల్ మిన్నేటి
రాయంచ తెగకు లేఁ రంగులునుప
తలమీద నెలకొన్నఁ నునుసోనచానతా
మేనుజానుకొకింతఁ మెరుగు వెట్ట
పాపరారవణాలఁ పసమానికపురంగు
సెగకంటికసటు బాఁయగనొనర్ప
మెడబెడంగుకప్పుఁ మినుకుమేనను గ్రాలు
తోలుదువ్వల్వకుఁ దోడుపడగ

గీ. నొకటికొక్కటమేనజెఁన్నొసగుచుండు
అందమిరువెృందబెంపొందిఁయులరితౌర

భూతలోకేశ ఆచంట పురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 45

సీ. కమనీయశుభదేహ కరుణారసోత్సాహ
సురసంఘపాలభా సురకపోల
నాగరాట్కేయూర నతజనమందార
దుష్టలోకవిదార దురితదూర
నందితార్తస్తోమ వందితసుత్రామ
కైలాసవాసవి కాసహాస
మహనీయహితవేష మంజులామృతభాష
సర్వలోకాధార సద్విహార

గీ. విశ్వసంపాద్యనిరవద్య వేదవేద్య
నన్ను కృపఁబ్రోవవే జగ న్నాథనాథ
భూతలోకేశ ఆచంట పురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 46

సీ. శబ్దమర్థంబును సహజంబుగా నేక
మైయున్న చందంబు నచ్చుపడఁగ
పుష్పంబు పరిమళంబును నైజముగ నేక
మైయున్న పోలిక యావహిల్ల
ఘనసువర్ణము వన్నె యును నొప్పగా నేక
మైయున్న మాడ్కి వెంపంగలింప

చంద్రికయునుపూర్ణ చంద్రుఁడుతగనేక
మైయున్నకైవడి యందమొంద
గీ. కాఁపుమునుకాయమేకంబు గాఁగసుఖము
కాంచుసతికినిపతివీవె గాకయొరుఁడె
భూతలోకేశఆచంట పురనివేశ
భావభవనాశరామేశ పార్వతీశ. 47

సీ. మడమలతడబడు జెప్పఁగా నిక్కనకనక
లాడునెన్నడుముజ వ్వాఁడబెళుకు
బేడిసమీలను బెదరించుకందోయి
మిసమిసలెసగునె న్నొసలమసలు
భసలములననెరు లెసఁగవివ్వచ్చురా
పచ్చలబోలుపొందు బాజుబందు
లందమందకడాని యందెలరవలిజె
న్నుందియంచలనడ గ్రిందుపరప
గీ. వెన్నుడన్నగుచెన్ను నీవెన్నమరచి
చన్ననిన్నెన్నవలువన్న జాలడన్న
భూతలోకేశఆచంట పురనివేశ
భావభవనాశరామేశ పార్వతీశ. 48

సీ. అల్కవాలుమాగుల్కు చిల్కతేజీనెక్కి
మావిలేచిగురాకు మావుబాకు

మొలచెక్కి యెలగోలు ముస్తాదువస్తాదు
చందురుండా మణి జంటనడువ
గొరవంకలాచలు కోయిలల్ చిల్కలు
పావురాల్లకుముకుల్ వాజుగొల్వ
తమ్మిమిద్దెఢమామి ధణథణ మోగియంగ
కేకీనకేబులు కూకవేయు

గీ. మించుపూములుల్క లెదనించు నించుపిట్టు
చంచదాలోకనాగ్ని దహించితౌర
భరాతలోకేశ ఆచంట పురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 49

సీ. తలనపరంజిని ద్దాతళ్కు లోల్కు మేల్
చెక్కడపుంబుట్టు సిరులెసంగ
రంగారుబంగారు రతనాలకంకణాల్
పోచీలుసూడిగాల్ పాలుపుమీర
రంగుచెలంగుల వంగపుమొగ్గల
కంచెలబిగిచన్ను గవదలిర్ప
ఎఱుకతవై హిమ గిరికిగౌరినిగాన
నరుగునాయార మెం తనినుతింతు

గీ. సుందరస్మిత నిందిత చందనార
విందబృందేందుమందార కుందకోశ

భూతలోకేశ ఆచంట పురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 50

సీ. గమగమవలమవొక్కపుతావివీడెంపు
కావిమోవికిబలుఠీవిబెనుప
మినుకుకాటుకరేక మిలమిలదెలివాలు
కన్గవకొకవింతకాంతినెరప
కళ్కులీనెడికెంపు కర్ణపూల్ దగదగల్
తళ్కులేచెక్కుటద్దములబొదల
నాణెమౌకట్టాణి యాణిముత్యపునత్తు
చిరునవ్వుకొకవింత సిరియొసంగ

గీ. తేటమాటలపాటల కూటవులను
మంచుమలమాలినివ్వాల పించెనౌర
భూతలోకేశ ఆచంట పురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 51

సీ. మొకమల్ జిలుగుదట్టి మొలగట్టిటీకైన
మోజాల్ బిగించిహా ముకొనిచెరుకు
సింగాణిచెంగల్వ చికిలినేజాబూని
గందంపుగుబ్బలి గాడ్పుటాము
టేనుంగుపైనెక్కి యెదిరిహుటాహుటి
కమ్రవిల్ పాదుషా కణకమూర

కాయమ్ము గాయమ్ము గానేయ నాయమ్మ
నాయమ్మ వనిజేర నన్నెఱుంగు
గీ. మఱచు నిన్నోరివగ గేరి యుల్ల గౌరి
దూరి సఖిఁ జేర్చు కేళికాగార మార
భూతలోకేశ ఆచంట పుర నివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 52

సీ. మీరి కాల్నడ దప్పి పారుగాజ్జంగి ప్రా
నీటి కాలువ లెట్లు దాటెదమ్మ
పచ్చకప్రపనంటి పచ్చకప్రపుటస
లెటుల కాలూని నీ వేగెదమ్మ
జోరున తేనెల సోనల జడిజిను
నెలమావి గమి నెట్లు నిలిచెదమ్మ
కమ్మ దెమ్మెర దోడుగా నున్న వెన్నెల
చిచ్చులో నీ వెటు జొచ్చెదమ్మ
గీ. యనుచు నాళీజనంబు నీకై విరాళి
బాళి మీరగ కాళిని బల్కు నార
భూతలోకేశ ఆచంట పుర నివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 53

సీ. వగగుల్కు తళ్కుల వజ్రాల బేసరి
కళ జెందుగు జరాతి ఖత్తునత్తు

తళతళల్ చెక్కు టద్దముమీదనటియింప
నీలాల బావిలీల్ నిగ్గులడర
మొగముజాబిల్లి కినగవుటన్నువ చెన్ను
వెన్నెలలీనంగ • నెన్నడుమను
మిన్నుకు మొగులన • మిన్కు నీలంపురా
మొలనూలు మొలమిల • మిలజెలంగ

గీ. జిల్కు తేజీవజీరుశా సిరియనంగ
నున్న యుమగూడియున్న నిన్నెన్న దరమె
భూతలోకేశ ఆచంటపురనివేశ
భావభవనాశ రామేశ • పార్వతీశ. 54

సీ. తావిగుబుల్ కొను గోవజవ్వాదివా
సనరవల్ మేనను జాదుకొనగ
నీరెండపై బర్వ • నిక్కు జక్కువలన
రంగుచెంగావి జెలంగురవిక
కప్పునగు త్తంపు గబ్బిగుబ్బ లెసంగ
బిత్తరంపుపిసాళి • బెళ్కు చూపు
తళ్కులదమ్మి మో • త్తము గ్రుమ్మరింపంగ
తొగవిందురాచ శా జగతిమీద

గీ. వెలయుగూర్చుండిమణివీణె వ్రేళ్ళమీటు
నుమగనుంగొనియానంద మొందుదార

భూతలోకేశ ఆచంట♦పురనివేశ
భావభవనాశ రామేశ♦పార్వతీశ. 55

సీ. జేజేలరాశాల♦సీయనుశ్వనలి
మించులజిగినద♦లించుమేను
కవకవజక్కువ♦కవవప్ర్వచన్గవ
కలదులేదనునౌను♦కౌనువెలయ
నూడిగపుంజేడె♦లాడాడదోడరా
వలిమలచూలితో♦గలసివలపు
పుప్పాడిశిప్పల♦పొగడలనీడల
మూవులతావుల♦మల్లెపొదల

గీ. జాజిపందిళ్లకిసిమిసి♦చప్పరముల
వన్నెగ్రుమ్మరుసీపహాయ♦లెన్నదరమె
భూతలోకేశ ఆచంట♦పురనివేశ
భావభవనాశ రామేశ♦పార్వతీశ. 56

సీ. వీణెకస్తురిబొట్టు♦విన్నాణముగదిద్ది
వలపులగోవజ♦వ్వాదిమేన
నలదిమేలిబనార♦సపరంజికమ్ముల
ఖండువా వలెవాటు♦గానొనర్చి
ఖర్మాబుటేదారు♦పాగపై మగరాల
నిగరాలసరిఫేషు♦నీటుగుల్క

షాణ్కలాబతులీవఽసఖలాతులాలుపా
పోసులుపదములఽపూనిమ్రోల
గీ. నలమణిగ్రీవనలకూబఽరులు చెలంగి
కొల్వగవయాళివెడలితౌఽగొనబుమీర.
భూతలోకేశఆచంటఽపుర వేశ
భావభవనాశరామేశఽపార్వతీశ. 57

సీ. రాజంపుముత్తెంపుఽరవడాల తెలిడాలు
వెలివలిపముకొక్కుఽతెలివియొసగ
మొగమరవంపుకెంఽమ్మోవి కెంపుఱుపెంపు
సవరింపుమెడబన్నఽసరులసిరుల
నందమందెడుకురుఽవిందంపుబాదామి
దగుకుందనపుజిగిఽజిగినిగుల్కు
శాతమన్యవశిలాఽశకలమేచకచక
చ్ఛకలూనుమేనెల్లిఽజమునవీన
గీ. కాళిగళపాళిహాళివిఽరాళిదాళి
తాళిముడిగొల్పుసీబాళిఽదరమెపొగడ
భూతలోకేశఆచంటఽపురనివేశ
భావభవనాశరామేశఽపార్వతీశ. 58

సీ. రాణరంజిలునపఽరంజికీల్‌బొమ్మల
పదములొయ్యననొత్తఽపంజరముల

పంచాస్త్రశాస్త్రాల్ౝ పలుకంగ చిల్కలు
పవడపుగోళ్ళపహాంౝ బట్టుపరుపు
పందిరిమంచముౝపై జేరి గారితో
తారుమారుల మోవిౝ మారుపులను
తడబడుమడుపులౝ తమినొడబడికల
సారెగిల్గింతగుౝ జాగుజలను

గీ. సుద్దులముద్దులనుసద్దిౝ ప్రొద్దుపుచ్చు
జాణతన మెచ్నౝ వేనోళ్ళ జాలవన్న
భూతలోకేశ ఆచంటౝ పురనివేశ
భావభవనాశ రామేశౝ పార్వతీశ. ౬౦

సీ. కుళితంపుకెంపులౝ గుల్కెడు రాగిడీ
రవనీరుజిల్కుమెఱుంగుపసరు
పసగ్రక్కుపక్కెరాౝ పచ్చలబిందీలు
జిగిబెళ్కులెసగిజేౝ జేలరాచ
సింగాణిచందంబుౝ జెందనొడ్డాణంపు
నిద్దాకడాసిడాల్ౝ నిగ్గుజగ్గు
క్రొమ్మించుమించులౝ గొనబాగు చేర్పుకర్క
ముత్యాలవడగళ్ళౝ ముదువుచూప

గీ. తురుము మబ్బుగ తొల్కరిౝ సిరిదనర్చు
మంచుమలచూలి సామేనౝ నుంచిశాగ

భూతలోకేశ ఆచంట ♦ పురనివేశ
భావభవనాశ రామేశ ♦ పార్వతీశ. 60

సీ. పెంపురువారంపు ♦ కెంపు రారవజవ
హావణింపుజాళువా ♦ బవిరలొరయు
మొల్కనిద్దానిగ్గు ♦ గా త్తైంపు పేరులు
వలిగుల్కు గబ్బి ♦ గుబ్బలచెలంగ
ముదురునెలసవురు ♦ కుదురగునుదురున
చొక్కమూచేర్పుక్క ♦ సొగసుగల్గ
వెరవెరకు చికిలి ♦ మ్మెరుగులశిరిచూలి
చిక్కటారిమిటారి ♦ చెన్నుమీరి

గీ. పెండ్లితరిగారినీయోర ♦ పేర్మిమీర
నణకుతలనున్న సొబగెన్న ♦ నలవటన్న
భూతలోకేశ ఆచంట ♦ పురనివేశ
భావభవనాశ రామేశ ♦ పార్వతీశ. 61

సీ. వెడవింటిదొరదాడి ♦ వెడలంగనూహించి
పూలకుంకుమమున ♦ బూజసేయు
దరుచికిగీతేజు ♦ తరులతర్వారన
చీనికలాబతు ♦ జిల్గువన్నె
పసనొసంగెడుకుసుం ♦ బాచీరకటిగట్టి
గంబురాజాభరా ♦ గంధములది

సొంపగు కెంపులు సొమ్ములు మైబూని
మగరాకశాసిక మాళిగందు

గీ. నగజ సర్వసుపర్వాంగ నలు భజింప
ప్రౌఢి జెల్వొందు నీవామ భాగమందు
భూతలోకేశ ఆచంట పురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 62

సీ. మేల్మి జరీబుటా మిసమిస మొగ్గల
రహిమించు పై తాణి రవికపిక్క
టిలివలిగుల్కు గుబ్బల చకచ్చకలుబ్బ
బహరీగు జాజరీ పట్టెలడరు
సన్నపావడమించు సరిమించు సరిగంచు
చీరపై మిసిమిడాల్ సౌరు దేర
బిందీలు రాగిడి బేసరి బావిలీ
లాదిగా గలనగ లందమొంద

గీ. వేల్పుటింతులు సీవిగుల్ వీవనీవు
ముచ్చటింతువు సనకాది మునులతోడ
భూతలోకేశ ఆచంట పురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 63

సీ. మారమణీమణి మణిదర్పణముజూప
వారాహియడపంబు వన్నెదాల్ప

కౌమారియుపరంజి కాళంజిపూనంగ
భారతీసతివిన్న పంబొనర్ప
పౌలోమితగటాకు బాగాలొసంగన
చ్చరపింతువీవసీ విరులువరలు
నుంగరవుంగులే సంగువాగురులహా
రంగుననొసలదు రంగలింప

గీ. వెలయుగిరికన్యతో గూడి వెండికొండ
చరులగ్రుమ్మరునీసౌరు సన్నుతింతు
భూతలోకేశ ఆచంట పురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 64

సీ. గురవేశ్రితామర తరవేధరాత్మజా
తోషితాయభుజంగ భూషితాయ
శూలినేఫాలదృ క్కీలినేగుణసింధ
వేకనద్రుచిజిత లోకబాంధ
వేనమ్రమవిష్ణవే విశ్వమితజిష్ణవే
కమలారిధారిణే•కలుషహారి
ణేగోతురంగాయ•నిర్మలాంగాయన
మస్తేయటంచునా మదిభజింతు

గీ. కటినికటఘటితవికట కరటిచర్మ
పటలపటపటనీలరు క్స్పటవికాస

భూతలోకేశ ఆచంటఁపురనివేశ
భావభవనాశ రామేశఁపార్వతీశ. 65

సీ. తెరగంటి తెగపాలఁదిండిపిండునుకడ
లిదరువ బోడముగఁడిదివిసంబు
మెసవిలోకములకుఁమేలొనర్చి శివను
నుడియుపారుఁ చిన్నిఁబుడుతకసువు
లోనగి శివనుసుద్ధిఁవెసనాలకించెనే
మదినమ్మి నిన్ను వేఁడదయజాలి
నున్ననన్నన్నని ఁన్మానగజాలను
హేతినిర్భిన్నకుంఁభీంద్రవిద్వి

గీ. షద్వపుఃపాతనోచ్ఛలఁతూర్మివిభుగ్న
కుంభికుంభీనసాచలఁకూర్మకేశ
భూతలోకేశ ఆచంటఁపురనివేశ
భావభవనాశ రామేశఁపార్వతీశ. 66

సీ. తిగపోరిళ్ళుగొట్టినఁదిట్టవుమిత్తిగొం
గవు వెనకయ్యాజిఁయ్యవుపణంతు
మెట్టుకూతురుచెట్టుఁబట్టినసామివి
బూచులగమినేలుఁపోఁడవంచు
మొక్కినేమదినెంచిఁమోడ్పుఁతాదల
గదియింపనను దయఁగనవ దేర

అక్షీణదాక్షిణ్య♦లక్షణలక్షిత
కరుణాకటాక్షవీ♦క్షాళిసంధు

గీ. క్షితసులక్ష్యక్షమాక్షామ♦క్షేత్రపత్ర
దంతిముఖపూర్ణభక్త♦కదంబకాశ
భూతలోకేశఆచంట♦పురనివేశ
భావభవనాశరామేశ♦పార్వతీశ. 67

సీ. శివభవ శ్రీకంఠ♦శితికంఠ స్మరహర
పురహరపన్నగ♦భూషణాప్ర
పన్నపోషణశీల♦భానుబృహద్భాను
భానునేత్రసితాభ్ర♦పాండుగాత్ర
పాహిమామంచునే♦బలవరించిననాల
కించవునామొర♦గిరిజకైన
జాలిపుట్టగదెల్ప♦జాలవ్రానతశత
మఖముఖసురవర♦మౌళిపాళి

గీ. తానసంతానమాలికా♦లీనకీర
ప్రసవరసధారణీధౌత♦పాదదేశ
భూతలోకేశఆచంట♦పురనివేశ
భావభవనాశరామేశ♦పార్వతీశ 68

సీ. గతినీవటంటిన♦న్గావంగనీకంటె
గతియెందునొండునే♦గాననంటి

నావంటిదీనులో నరుల నేలితివంటి
నేర్పులు నే నేమి నేరనంటి
తొంటినీలీలలు వింటిముక్కంటిన
న్వంటిపీడగజూడ వల్వదంటి
ప్రళయవేళాధ్వన ద్భయదాభ్రకాళిమ
కాయకరాళాంధ కాసురహన

గీ. నప్రముత్తేంద్రశుచియమ నైరృతాబ్ధి
నాథపృషదశ్వయక్షరా ణ్ణగనివేశ
భూతలోకేశఆచంట పురనివేశ
భావభవనాశరామేశ పార్వతీశ. 69

సీ. తొగరేనినిగనిగ నగునగుమొగముల
మగువలమగరాలఁ నగలతగటు
వగగుబ్బజిల్గుదు వల్వలజగజంపు
వెడవెడనడలత త్తడులవేడ
లేదుగాయెదనీదుఁ పాదముల్ కుదురుకొ
ల్పుమటన్న నోహోహో పాసగనింత
మాత్రమైనను జేయఁ మదిదల్పరాదొకో
శారీరరుచిజిత శారదాబ్జ

గీ. హారహీరసురాహార పూరగంధ
సారఘనసారహిమజలా సారకాశ

భూతలోకేశ ఆచంట•పురనివేశ
భావభవనాశ రామేశ•పార్వతీశ. 70

సీ. మొగదిగకన్నులు౹ నేనుగుతోల్వల్వ
కాడిల్లుబూడిద•గందమెద్దు
జుల్కతీత్తడి౹ చెల్మి బూచులతోడ
బోల్లినెమ్మేనుసం౹ ధిల్లనిట్టి
విభవమిప్పెడినిన్ను౹ వేదురువట్టిశా
ల్వాగబూనునన్న౹ నవలెనుగాక
నిన్ననపనియేమి౹ యున్నదిశాబాసు
సాయంసమారంభ౹ చటులనటన

గీ. భ్రమదదభ్రజటాచ్ఛటా౹ బహుళభంగ
స్వర్ధునీధ్వనిముఖరితా౹ శావకాశ
భూతలోకేశ ఆచంట౹ పురనివేశ
భావభవనాశ రామేశ౹ పార్వతీశ. 71

సీ. పుట్టింపరక్షింప౹ బొలియింపనబ్జసం
భవుడవై శ్రీరమా౹ ధవుడవై భ
వుడవయియున్నాడ౹ వొక్కడవరయంగ
నాద్యంతశూన్యుడ౹ వజుడవాద్యు
డవటంచుదెలియుశు౹ కాగస్త్యశౌనక
దూర్వాసకౌశికా౹ దులకుగాక

వశమె యస్మాదృశ♦స్పృశమనీషలకైన్న
పటహాభూరిధ్వని♦స్ఫాయదుత్క-

గీ. టాభఙ్ఘటీఘోరకహకహాకాట్టహాస
ఘోషనిర్భిన్నబ్రహ్మాండకుహరదేశ
భూతలోకేశ ఆచంట♦పురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 72

సీ. మనుపజేజేలలో మంచిదేవర వంచు
ముదురుచదువుతుదల మెఱసెననుచు
పెద్దసుద్దులు తద్దయును బాటించి
సేవింపవంచన చేసినన్ను
గనవయ్యయో యింత కఠినంబు బూనుట
కేదిగతంబో నేనెఱుగనలిక
దృగ్విష్వగుచ్ఛల ద్వీతిహోత్రస్ఫాయ
దుత్కటవిస్ఫులింగోగ్రహేతి

గీ. చక్రదీపవపుఃపుష్ప♦చాపఘాతి
ధామదిగ్మూర్ధభాస్వదుద్యద్దినేశ
భూతలోకేశ ఆచంట పురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 73

సీ. రక్షింపవేనన్ను♦రాజరాజవయస్య
శశిధరత్ర్యక్షపం♦చాస్యయనగ

పోషింపవేనన్ను భుజగేంద్రకంకణ
ఫాలదృగ్గతపంచ బాణయనగ
పాలింపవేనన్ను పార్వతీప్రియధామ
చూడామణీకృత సోమయనగ
కరుణింపవేనన్ను కమలాప్తశశినేత్ర
భవమహార్ణవయాన పాత్రయనగ

గీ. విషముదిన్నట్లుపలుకవు వినవుమనవి
సాటిసామమునిజమయ్యె స్వామినీకు
భూతలోకేశ ఆచంట పురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 74

సీ. తతరత్నకాంచనాం చితసౌధములకంటె
విహితమా ప్రేతభూ విహరణంబు
మంజులమణిమయ మంజీరములకంటె
చిత్రమాభుజగమం జీరచయము
మవ్వంపుమేల్ జరీ దువ్వల్వకంటెను
మృదులమా మువ్వన్నె మెకముతోలు
నలువైననడలజె న్నారువార్వముకంటె
గౌరవమా వెలి గబ్బిగిబ్బ

గీ. భక్తులడిగినలేదను పనికివల్ల
జేసికొనబూనియీవేస మేసితౌర

భూతలోకేశ ఆచంట ♦ పురనివేశ
భావభవనాశ రామేశ ♦ పార్వతీశ. 75

సీ. పల్లకిలందలాల్ | బాబాలునడుగంగ
నెరుగ నేనీవెద్దు ♦ నెక్కుచుంట
చీనిచీనాంబరాల్ | జిల్గుశాల్వాలుగోర
చూడ నే మొలతోలు | చుట్టుచుంట
మురుగులుసరిపెణాల్ | ముఱిడీలుయాచింప
కాన నేపాముల | బూనుచుంట
భక్ష్యముల్ భోజ్యముల్ | పానీయములు వేడ
వినియుండ నేనీవు | విసముదినుట

గీ. వెఱ్ఱినేనిన్నెఱింగియు | విత్తమడుగ
చాలునీభక్తిస్థిరముగా | సంఘటింపు
భూతలోకేశ ఆచంట ♦ పురనివేశ
భావభవనాశ రామేశ ♦ పార్వతీశ. 76

సీ. మణిగణవిభ్రాజ | మానరూపుడు మామ
కాంచనాహార్యము | గార్ముకంబు
రాజతాద్రి యెగిము | రాజరాజు సఖుండు
నన్నపూర్ణ ప్రియు | యమృతవాపి
దీర్ఘికయుపవని | దేవతాగమవాటి
కామధేనువుదొడ్డి | గల్గుగిడ్డి

యైనలోభితనానఁగనవివాదుకకుదేక
బువ్వబిచ్చాలునుఁబొట్టనింపి
గీ. కాలమీరీతికష్టానఁగడపుచున్న
నిన్ను జేరిననా వెట్రిఁ నెన్న వేల
భూతలోకేశ ఆచంట♦పురనివేశ
భావభవనాశ రామేశ♦పార్వతీశ. 77

సీ. శ్రీశైలపతితోడఁజెప్ప నేమోయని
వెత్తికైనను నీవుఁ వెరవవైతి
భీమేశ్వరునితోడ♦బ్రేలు నేమోయని
నాడికకైననుఁనోడవైతి
అవిముక్తపతితోడఁనాడు నేమోయని
కొదువకైనను నీవుఁనదలవైతి
గోకర్ణనాథుతోఁగొణుగు నేమోయని
సడికైననీవేమిఁజడియవైతి
గీ. వహవాయేమైనగానినీ♦వరసినన్ను
సాకలేవైతివనినిన్ను♦చాటువాడ
భూతలోకేశ ఆచంట♦పురనివేశ
భావభవనాశ రామేశ♦పార్వతీశ. 78

సీ. నిన్ను సేవింపక♦మున్ను నరుండన్న
మంశుకమారామ♦మాలయంబు

నామ యూంభావమా◆నంగంబుగలిగియు
నన్యమెరుగక యు◆హార్నిశంబు
సేవించిభిక్షుడై◆చీరగట్టగలేక
కాటఁ గేవలవెఱ్ఱి◆గా జరించి
గుట్టమెట్టలవెంట◆గూడిమేనరవెల్ల
దన మొందిదలయేరు◆దనరుచుండ

గీ. తుదినినినుగొల్వదారకొను◆పదవిదిగద
బళిరనీభక్తసముదాయ◆భాగ్యమహిమ
భూతలోకేశఆచంట◆పురనివేశ
భావభవనాశరామేశ◆పార్వతీశ. 79

సీ. కూరిమిమీరంగఁగూతునాలిగ జేసె
కొడుకునురథచోదఁకునిగ జేసె
మామనమ్ములపొదిఁగా ముదమున జేసె
దారనురథముగాఁదనర జేసె
బావనన్నను తేరిఁబండ్లుగానొనరించె
తానుశిలీముఖఁతనువహించె
నట్టిమిత్రునిపుత్రుఁనభినవాకారునీ
కంటిమంటలచేతఁగాల్చినట్టి

గీ. కఠినపాకివిదయజూడఁగలవెనన్ను
గలయుగతిలేక నిన్గొల్వఁవలసెగాక

భూతలోకేశ ఆచంట పురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 80

సీ. పుణ్యజనాత్యయస్ఫూర్తి వీవంటివా
పుణ్యజనాత్యయస్ఫూర్తి వీవు
బ్రహ్మహత్యక్రియాపరుడవీవంటివా
బ్రహ్మహత్యక్రియాపరుడవీవు
పరదారసంగతిప్రబలుఁడవంటివా
పరదారసంగతిప్రబలుఁడీవు
మఘవినాశక్రియామతివినీవంటివా
మఘవినాశక్రియామతివినీవు

గీ. అరయ స్వామిగావ సేవకోయ నెడుసూక్తి
గలుగ దేనన్ను దాసునిఁగాఁగ నేలు
భూతలోకేశ ఆచంటపురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 81

సీ. శివశివయనినిన్ను జింతనచేసిన
పాపసంఘంబులు వాపవేల
హరహరయనినిన్ను నార్తిఁ భజించిన
తాపత్రయంబుల మాపవేల
భవభవయనినిన్ను బ్రస్తుతిచేసిన
కలుషసంఘంబుల గాల్పవేల

మృడమృడయ! నిన్నుఁ మ్రొక్కి సేవించిన
దుఃఖసంతతులనుఁ దునుమవేల
గీ. కలిమిదయచేయుటకు నీకుఁ గష్టమైన
నింతమాత్రము చేయ నీకేమి కొరత
భూతలోకేశ ఆచంట పురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 82

సీ. మోహవశంబున మునిదారలను గూడ
దారుకావనమునఁ దారినావు
భక్తిభావము మదిఁ బరికింపగా గోరి
కరమధికభల్లాణుఁ గదిసినావు
చతురత నెరుకలసానివై గట్టురా
పట్టికై వలిమల మెట్టినావు
వరగర్వవృకసురవైరి కేల్గవతల
పై పెట్టగమకింపఁ బారినావు
గీ. గానిరజతాద్రినున్నను గానరావె
భో మహాదేవ దేవ శంభో యటన్న
భూతలోకేశ ఆచంట పురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 83

సీ. ఏనీపదాంబుజం బింద్రాదిసురశిరో
రాజితరత్ననీరాజితంబు
యేనీస్ఫురన్నామ మమితజఘోరాకార

దారుణకింకరో త్సారణంబు
యేనీపరాక్రమం బిభదానవవ్రాత్తాల
భయదాపఘనపవన పావకంబు
యేనీదయాలోక మిందిరాసుందరీ
సుందరేందిందిరా ళిందకంబు

గీ. అట్టినీయాదునామమ నవరతము
మరులుకొనజేసి బ్రోవవే మదనహరణ
భూతలోకేశ ఆచంట పురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 84

సీ. ఆమ్నాయములు మహా దాదులు మాతృకల్
సనకాదిమౌనులు సన్నుతింప
మందారవనికేళి మహితామృతాపగా
పాళింతమాలూర వనాంతరమున
దినకరాబ్జానల దీప్తితిరస్కార
రుచిరరత్నచిరత్న రచితసౌధ
తలఘనకాంతిచిం తారత్నశోకేస్ధ
వీథిపై నుమగూడి పేర్మిమీఱ

గీ. నిశ్చలానందనిర్భర నిత్యభూతి
వెలుగునీవేడనా మొర వినుటలేద
భూతలోకేశ ఆచంట పురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 85

సీ. వనజనయనహిత వసుమునిజననుత
భుజగకటకశివ రజతశిఖరి
నిలయధనదసఖ లలితతనురుచివి
జితదరదరకర వితతచరిత
నిగమహయహార ఫణిగుణావృషగమన
కమలహితశిశిర కరకనయన
విమతగజదనుజ విదళనచణహిమ
కరధరనగధర శరసుశరణ

గీ. సతతహిమగిరిశిఖరక లితవిహరణ
వటవిటపినికటనిలయ వరదగిరిశ
భూతలోకేశ ఆచంట పురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 86

సీ. గణపతిసేనాని కాలభైరవవీర
భద్రులునల్వురు భద్రయశులు
సుతులునీకైదవ సుతునిఁ గాచిర
క్షింపుమంచుననిరీ క్షించియుండ
గణపతిత్వముదేవ గణపతిత్వముకాశి
కాపతిత్వముసర్వ గణపతిత్వ
మొనరనిచ్చియుపేక్ష గనవైతివహహానా
కూయిగిరిజకైన జేయుదెలియ

గీ. పెద్దకొడుకులపై ప్రీతిఁ బెద్దతండ్రి
కన్న సామెత నిజమాయెఁ నెన్నిచూడ
భూతలోకేశ ఆచంటఁ పురనివేశ
భావభవనాశ రామేశఁ పార్వతీశ. 87

సీ. పాతకతాంతజీమూతవాతూలంబు
దారిద్ర్యదవవహ్నిఁ వారిదంబు
తీవ్రదుస్సహదుఃఖతిమిరప్రభావంబు
భవమోహసాగరఁ బాడబంబు
భక్తకామితఫలఁ పారిజాతనగంబు
యోగిసంతానభాగ్యోదయంబు
కాలకింకరగర్వఁ కరిమృగరాజంబు
సేవకజనమీనఁ జీవనంబు

గీ. సంగదనరారు నీపాదఁ నలినయుగళ
మస్మదీయహృదంభోజఁ మందు నిలుపు
భూతలోకేశ ఆంచటఁ పురనివేశ
భావభవనాశ రామేశఁ పార్వతీశ. 88

సీ. అవ్యక్తునచలుఁ ననంతుననామయు
నక్షయునవికారుఁ నద్వితీయు
నజునప్రమేయుఁ ననాదినిధనునాఢ్యు
నజితునతీంద్రియుఁ ననఘునమలు

నక్షయునాదిమ ధ్యాంతశూన్యునసంగు
నకలంకునసుపము నజరునాద్యు
నమరథనాకారు నాగమసంవేద్యు
నఖిలకారణుమృడు నాదిదేవు

గీ. నిన్నుభజియించిబుధులుని నింద్రభక్తి
పొందుచుందురు కైవల్య భూరిసుఖము
భూతలోకేశఆచంట పురనివేశ
భూవభవనాశరామేశ పార్వతీశ. 89

సీ. నిర్గుణునిరవద్యు నిగమాంతసంవేద్యు
నీరజాక్షప్రియు నిరుపమాను
నీరధితూణీరు నిర్జితాసురవీరు
నిత్యునిరంజను నిష్కలంకు
నిష్కలునిష్కలు నిర్వికల్పునిరీహు
నిష్కామునిశ్చలు నిర్వికారు
నిర్జరసంసేవ్యు నిర్నిద్రమహిమాఢ్యు
నీరజభవనుతు నిఖిలభవాశ్య

గీ. నిన్నుగొల్వంగనేరని నీచమతులు
అవ్యయానందపదమున నలరగలరె
భూతలోకేశఆచంట పురనివేశ
భావభవనాశరామేశ పార్వతీశ. 90

సీ. సకలపాపౌఘనాశకమైనభవదీయ
నామస్మరణకీర్తనమ్ములవలన
విముఖులై కామ్యకర్మములాచరించుచు
నష్టమనీషలదుష్టకార్య
రూఢికర్మగుణానురూపదేహముదాల్చి
పుత్రమిత్రకళత్రభోగవిషయ
దుఃఖదుస్సహపీడదురపిల్లి కామాగ్ని
తంతప్యమానులై ధరజరించు

గీ. మానవులునీపదాంబుజధ్యానగరిమ
నప్రతర్క్యాపవర్గమునందగలరె
భూతలోకేశ ఆచంటపురనివేశ
భావభవనాశ రామేశపార్వతీశ. 91

సీ. నీమాన్యతత్వార్థనిశ్చితబోధక
థాసుధాబ్ధినినరుల్ దగిలిగ్రుంక
కధిగతవ్యర్థప్రయత్నులై కాయమా
యాసంబుజెందంగ నఖిలదిశల
గలతీర్థములనెల్ల గలయనాడినయంత
తామసకామసంధానదుర్వి
కారమానసభావకలుషంబువోవునే
బహిరంగపంకంబు పాయుగాని

గీ. నిరుపమాత్మానుసంధాననిత్యనిర్వి
కారవిజ్ఞానమునకంటెఁ గలదె వరము
భూతలోకేశ అచంటపురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 92

సీ. ఆర్తరక్షణకళాఖ్యాతదైవములలో
నధికుండు నీకంటెఁ బరయ లేఁడు
బహుళవిపద్దశాభావితాత్మకులలో
నాకంటె నధికుఁడౌ నరుఁడు లేఁడు
అధికులమిర్వురమరయఁ బోషకపోష్య
భావంబు గలదు సంబంధమెన్న
గాన నన్ రక్షింపఁ గడవని విధి నీకు
విధి నాకు నిన్ జేరి విడువకుంట

గీ. ధర్మమిది నాకు నీకును దప్పఁబోకు
మెంచి డెందంబులోన నూహించుమయ్య
భూతలోకేశ ఆచంటపురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 93

సీ. కమలనాభుఁడు మృదంగంబు మ్రోయింపంగ
చతురాననుఁడు తాళగతుల నెరప
వాణి విపంచికావాదనం బొనరింప
వేల్పురేఁడరిమురిఁ వేణువూద

మునివరుల్ కాహళుల్ ముదమార వాయింప
సంగీతమిందిరా సతి నెఱపగ
జేజేలు నటనంబు చెలగి యాలోకింప
విద్యాధరాదులు వినుతి సేయ

గీ. తకధకిట ఝ్ఝణుతను మ దాండవమును
సంధ్యవేళ నొనర్తువు సంతతంబు
భూతలోకేశ ఆచంట పురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 94

సీ. జిహ్వ గల్గు ఫలంబు శివ శర్వ భవ యని
పలుమారు భక్తిని బల్కనేని
చేతులున్న ఫలంబు శ్రీమహాదేవ నీ
చరణ సపర్యలు సలిపెనేని
శిరము గల్గు ఫలంబు చిత్తజాంతక నీకు
ముదమార సతతంబు మ్రొక్కనేని
వీనులున్న ఫలంబు విశ్వేశ నీ నామ
కీర్తనల్ రతి నాలకించెనేని

గీ. కానిచో జిహ్వ కర మస్తక శ్రుతులును
వ్యర్థములుగావె వానికి వసుధలోన
భూతలోకేశ ఆచంట పురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 95

గీ. నిరుపమాత్మానుసంధాననిత్యనిర్వి
కారవిజ్ఞానమునకంటెఁగలదె వరము
భూతలోకేశ అచంటపురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 92

సీ. ఆర్తరక్షణకళాఖ్యాతదైవములలో
నధికుండునీకంటెనెవరయు లేదు
బహుళవిపద్దశాభావితాత్మకులలో
నాకంటెనధికుఁడౌనరుఁడు లేఁడు
అధికులమిద్వరమరయఁ బోషకపోష్య
భావంబుగలదు సంబంధమెన్న
గానన్ రక్షింపఁగడవనివిధినీకు
విధినాకునీ జేరి విడువకుంట

గీ. ధర్మమిదినాకునీకును తప్పుబోకు
మెంచిదెందంబులోననూహించుమయ్య
భూతలోకేశ ఆచంటపురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 93

సీ. కమలనాభుఁడుమృదంగంబుమ్రోయింపంగ
చతురాననుఁడు తాళగతుల నెరప
వాణివిపంచికావాదనంబొనరింప
వేల్పు రేడరిమురి వేణువూద

మునివరుల్ కాహళుల్ ముదమార వాయింప
సంగీత మిందిరా సతి నెఱపగ
జేజేలు నటనంబు చెలఁగి యాలోకింప
విద్యాధరాదులు వినుతి సేయ

గీ. తకధకిట ఝణుతను చు దాండవమును
సంధ్యవేళ నొనర్తువు సంతతంబు
భూతలోకేశ ఆచంట పురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 94

సీ. జిహ్వ గల్గు ఫలంబు శివశర్వ భవయని
పలుమారు భక్తిని బల్కనేని
చేతులున్న ఫలంబు శ్రీమహాదేవ నీ
చరణ సపర్యలు సలిపెనేని
శిరము గల్గు ఫలంబు చిత్తజాంతక నీకు
ముదమార సతతంబు మ్రొక్కెనేని
వీనులున్న ఫలంబు విశ్వేశ నీనామ
కీర్తనల్ రతినాల కించెనేని

గీ. కానిచో జిహ్వకరమస్త కశ్రుతులును
వ్యర్థములు గావె వానికి వసుధలోన
భూతలోకేశ ఆచంట పురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 95

సీ. మందరపురుహూత ముఖదేవబృందముల్
జయజయేతిధ్వని సందడింప
దాపలవై కుంత ధనదులాదటనిష్ఠ
గోష్ఠివినోదంబు కూర్మి నెరప
సనకసనందన చతురాననాదులు
వలపల, శ్రుత్యుక్తి వాదు సేయ
కలహాశనుడు మ్రోల కలవల్లకీస్వన
సంగతిసంగీత సరణిజరుప

గీ. కొండరాచూలితో గూడి నిండుకొల్వు
కూటమున నుందు వౌరహా కూర్మి మీర
భూతలోకేశ ఆచంట పురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 96

సీ. తలనున్న మిన్నేటి తరగలచప్పుళ్ళు
రహిమించుమద్దెళ రవముగాగ
సీవిరుల్ వీచు జే జేవెలందులమణి
కంకణధ్వని తాళగతులుగాగ
గౌరీకరాంచిత కంజగంధం బౌను
తేటితుటుము మ్రోత పాటగాగ
తెరగంటిబాసవాల్ దారమీటు వల్లకీ
కలనినాదంబు పాంగంబుగాగ

గీ. సలయగతిభృంగినాట్యంబు సలుపువేళ
వింతదివిజులతోఁ జిత్త గింతువౌర
భూతలోకేశ ఆచంట పురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 97

సీ. మస్తకలోచన మనసామయ మహా
శూలమేహజ్వరా భీలకాస
యక్ష్మాశ్మరీక్షయా ద్యములైన రోగముల్
మాన్పవైద్యుడవీవు మందు భూతి
రౌరవంబును మహా రౌరవంబును మృత్యు
జన్మజరాదులం దందు రుజలు
జీవుని బాయంగ జేయు వెజ్జవు మందు
భూతేశ శర్వ రక్షేతియనెడు

గీ. నుడువెయనుపానముగ నాకు నిడుము నీవు
భక్తిస్థిరమున నద్రిజా ప్రాణనాథ
భూతలోకేశ ఆచంట పురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 98

సీ. కోపమా లేక నా పాపమా యిది కాల
లోపమా నన్నిటు లొంగజేయ
అందమా యిది నీకు చందమా నాభాగ్య
మందమా నన్ను శ్రమ నొందజేయ

ఘోరమాయిది గ్రహాచారమా నే జేయు
నేరమా నను సవికారు జేయ
నీతమాయిది నిజాకూతమా నిఘృణా
జాతమా నను దైన్యభీతు జేయ

గీ. యేల నన్నేల జాగేల వేలుపులను
కరుణగలవారు నీకంటె గలరె యొరులు
భూతలోకేశ ఆచంటపురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 99

సీ. శంకర నీజటాజాలచంచద్ద్యుతి
ప్రకటహరిద్రపంకంబుగాగ
కైలాసవాస నీకంటిమంటలరంగు
సొగసైన కుంకుమచుక్క గాక
కనకాద్రిచాప నీకంఠకాళిమకాంతి
నెరపు కాటుకరేఖ నీటుగాగ
గోరాజగమన నీకొమరొందు మైచాయ
సిరిమించు వెలిపట్టుచీర గాగ

గీ. నలర గై జేసికొని గొల్చు నతివ లనగ
తెలివి జెన్నొందె నారవిదిశలు దిశలు
భూతలోకేశ ఆచంటపురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 100

సీ. కాంచనాహార్యము కార్ముకంబుగ జేసి
కుండలిరాజును గుణము జేసి
చంద్రభాస్కరులను చక్రముల్గా జేసి
రాజీవభవుని సారధిగ జేసి
అంబుజనాభుని నంబకంబుగ జేసి
రత్నగర్భను పటు రథము జేసి
ఆమ్నాయములను వాహనములుగా జేసి
తోయధీశుని యంప దొనగ జేసి

గీ. నీవు రధికుడవై పేర్మి నిగుడ మెరసి
త్రిపురముల గూల్చితౌ నొక్క దెబ్బలోన
భూతలోకేశ ఆచంట పురనివేశ
భావభవనాశ రామేశ పార్వతీశ. 101

సీ. సురమహీరుహ గేహ సుందరతర దేహ
పన్నగరాడ్భూష భక్తపోష
శీతశైలవిహార సింధురాజగభీర
పుంగవేశతురంగ మంగళాంగ
మునిజనవనచైత్ర మోహలతాదాత్ర
వందారుగీర్వాణ వనధితూణ
కాంచనాచలచాప కమనీయతరరూప
విశ్వంభరాధార వేదసార

గీ. దివ్యమునిజనసన్నుత ◆ దేవ దేవ
శ్రవణమంగళతరనామ ◆ సల్లలామ
భూతలోకేశ ఆచంట ◆ పురనివేశ
భావభవనాశ రామేశ ◆ పార్వతీశ. 102

సీ. జాలంధరాటోప ◆ శైలరాడ్దంభోళి
ద్విపయామినీచర ◆ తిమిరహేళి
అంధకాసురవిగ్ర ◆ హారణ్యదవకీలి
స్మరయశశ్చక్రాంగ ◆ జలదపాలి
పురనిశాచరబల ◆ ముదిరఘోరసమీర
కాలావలేపద్రు ◆ ఘనకుఠార
దుందుభితమమిత్ర ◆ దోషలతాదాత్ర
చటులాగ్నికృన్నేత్ర ◆ జాతిచైత్ర

గీ. దీనజనకల్పపాదప ◆ దివ్యపాద
భక్తచింతామణిస్ఫుర ◆ ద్భవ్యవీక్ష
భూతలోకేశ ఆచంట ◆ పురనివేశ
భావభవనాశ రామేశ ◆ పార్వతీశ. 103

సీ. రేయనుబగలొక్క ◆ రీతినిదీపించు
శశిబింబమనవొప్పు ◆ సతిమొగంబు
పగలురాతిరినొక్క ◆ భంగినివికసించు
కంజాతయుగమింతి ◆ కన్నుదోయి

వాడక యెప్పుడు • శాసనగలిగిన
నీలోత్పలసుమంబు • నెలత మేలు
మేల్మి బంగరుచాయ • మెరయుమదేభేంద్ర
కుంభద్వయముకల్కి • కుచయుగంబు

గీ. అవికులమునకుగురువగు • నతివకుచము
లిట్టిగిరిసుతకర్ధాంగ • మిచ్చితౌర
భూతలోకేశ ఆచంట • పురనివేశ
భావభవనాశ రామేశ • పార్వతీశ. 104

సీ. భవవిమోచనసూత్ర • పావనచారిత్ర
భావుకగాత్రతు • భ్యంనమోస్తు
మహనీయతరవేష • మంజులామృతభాష
పన్నగభూషతు • భ్యంనమోస్తు
వందారుమందార • వననిధితూణీర
వ్రతకఠూరతు • భ్యంనమోస్తు
శ్రుతిచతుష్టయఘోట • శుచినయనలలాట
పదనమ్రఖేటతు • భ్యంనమోస్తు

గీ. అనుచునాతతభ • క్తినినతులగతుల
నతులొనర్చెదనీపాద • నలినములకు
భూతలోకేశ ఆచంట • పురనివేశ
భావభవనాశ రామేశ • పార్వతీశ. 105

సీ. కాశ్యపీకామినీ♦కమనీయముఖపద్మ
ముక్తాలలంతికా♦స్ఫురితమగున
యాచంటపురమున♦నంఘ్రిజాతాన్వయ
మహితమేకావంశ♦మౌక్తికాయ
మానరాగయ్యార్ధి♦మణికినిచల్లమాం
బకునగ్రగవరతనూ♦భవుడనైన
శేషావనీదేవ♦పావనపాదరా
జీవసేవాజీవ♦జీవితుండ

గీ. బావనాఖ్యుడతావక♦పాదభక్తి
తోడనర్పించితినిసీస♦శతకమిదియు
భూతలోకేశఆచంట♦పురనివేశ
భావభవనాశరామేశ♦పార్వతీశ. 106

సీ. శాలివాహనశక♦సంవత్సరములలో
చనగిరిశైలేందు♦సౌమ్యవర్ష
భాద్రపదాసిత♦పక్షాష్టమీసోమ
వారముననుభవ♦ద్వర్ణనమున
పుట్టువుసఫలత♦బొందింపదలచినే
సీసశతంబుర♦చించినాడ
నెందాకభాస్కర♦హిమకరతారకా
కరిహరిగిరికిరి♦కమఠధరలు

గీ. దరలకుండెడునందాక • తావకీయ
కరుణనిదియొప్పగాతస • త్కవులసభల
భూతలోకేశ ఆచంట • పురనివేశ
భావభవనాశ రామేశ • పార్వతీశ. 107

సీ. విన్నపమాలించు • విశ్వేశ సర్వేశ
విశ్వోద్భవస్థితి • విలయకరణ
ఆచంటపురమున • నంగనా స్తనలింగ
విఖ్యాతి వెలసిన • వేల్పభక్తి
నీకర్పితంబుగ • నేరచియించిన
సీసపద్యశతంబు • చిత్తగించి
రహివిన్నజదివిన • వ్రాసినవారికి
ధనధాన్య వాహన • దంతిధామ

గీ. పుత్రమిత్రకళత్రవి • స్ఫూర్తిఁ పరమ
పదవిదొరకొనజేయవె • ఫాలనేత్ర
భూతలోకేశఆచంట • పురనివేశ
భావభవనాశ రామేశ • పార్వతీశ. 108

ఆచంటరామేశ్వర శతకము.

సంపూర్ణము.

13232